నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 19,మార్చి 2024





## సోమవారం నుండి మొదలైన పదోతరగతి పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

2లో...



## గ్రాండ్ అంటేనే బ్రాండెడ్

నగరాలకు దీటుగా, నాణ్యమైన ఫర్నిచర్

గృహిణీలు మెచ్చే మోడల్స్ గ్రాండ్ ఫర్నిచర్‌లో..

గ్రాండ్ ఫర్నిచర్ సందర్శనలో ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి



సూర్య బ్యూరో/సత్తుపల్లి మేజర్ న్యూస్ : బ్రాండెడ్ గృహోపకరణాలు గ్రాండ్ లో సరసమైన ధరలకు అందుతున్నాయని ,గ్రాండ్ అంటేనే బ్రాండ్ అని అభినందించారు ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి .సోమవారం పట్టణ శివార్లలో గల గ్రాండ్ ఫర్నిచర్ అవుట్ లెట్ ను ఎం.ఎల్.ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సందర్శించి పలు గృహోపకరణాలకు కొనుగోలు చేశారు. గ్రాండ్ ఫర్నిచర్ కి విచ్చేసిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయికి గ్రాండ్ అధినేత మౌలాలి సాధర స్వాగతం పలికారు.

2వ పేజీలో...



## పెట్రోల్ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న గన్నవరం బంక్ సిబ్బంది

### సెల్ ఫోన్ మాట్లాడుతూ పెట్రోల్ కొడుతున్న సిబ్బంది



సూర్య వైరా న్యూస్: ఖమ్మం జిల్లా వైరా మండలంలోని గన్నవరం గ్రామంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో ఉండే హెచ్ పీ పెట్రోల్ బంక్ సిబ్బంది పెట్రోల్ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు వాహనాల్లో పెట్రోల్ పోయించుకునేందుకు వస్తున్న ద్విచక్ర వాహనదారులను బంకు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

2లో...

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

వల్లభి చెక్ పోస్ట్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం (సూర్య బ్యూరో): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

2లో...

## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2లో...

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



2లో...

## నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్



- నగరంలోని పలు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు
- నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 50 వాహనాలకు జరిమానా
- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు

2లో...

## చెక్ పోస్ట్‌ల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో): చెక్‌పోస్ట్‌ల వద్ద అధి కారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక కాల్వఒడ్డు, నయాబజార్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్ట్ ను సోమవారం కలెక్టర్ తనిఖీ చేశారు.

2లో...



## వివాదాస్పద, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం, మార్చి 18: నిరాధార, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

2లో...

## సోమవారం నుండి మొదలైన పదోతరగతి పరీక్షలు

**పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**




**ఖమ్మం, (సూర్య బ్యూరో):** సోమవారం నుండి పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ సోమవారం స్థానిక నయాబజార్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతోపాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో సజావు పరీక్షల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగాఏర్పాటు చేసిన 97 పరీక్షా కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 10148, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 6429, మొత్తం 16577 మంది రెగ్యులర్, 279 మంది ప్రయివేటుగా పరీక్షలు వ్రాస్తున్నట్లు ఆయన అన్నారు. 97 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 97 మంది శాఖాధికారులు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్, 97 సిట్టింగ్ స్క్వాడ్, 1983 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు.ఈ సందర్భంగా నయాబజార్ కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ నర్సింహారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

మొదటి పేజీ తరువాయి

సోమవారం ముదిగొండ మండలం వల్లభి చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ,జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 %ఞ%7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

### ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో భాగంగా క్షేత్ర స్థాయిలో నిఘా కొరకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ బృందాల వాహనాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ నూతన కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఇట్టి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఖమ్మం నియోజకవర్గంలో 3, పాలేరు నియోజవర్గంలో 3, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లో రెండు చొప్పున విధులు నిర్వర్తిస్తాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సిపిఓ శ్రీనివాస్, ఖమ్మం ఎంపిఓ వెంకటరమణ, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చెక్ పోస్ట్ ల వద్ద అధికారులు అప్రమత్తం గా ఉండాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## గ్రాండ్ అంటేనే బ్రాండెడ్

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా ఆమె పరువుల తయారు చేసే విధానం, కంపెనీని స్థితి గతులను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గృహపకరణలో ఇంటికి కావాల్సిన అన్ని రకాల మోడల్ వస్తువులు, ఫర్నిచర్ ఖమ్మం, విజయవాడ, హైదరాబాద్, రాజమండ్రి వంటి నగరాలకు దీటుగా మన సత్తుపల్లిలో లభించటం చాలా సంతోషదాయక మన్నారు. రాష్ట్ర ,జిల్లా వ్యాప్తంగా గ్రాండ్ ఫర్నిచర్ అవుట్ లెట్ విస్తరించి సరసమైన ధరలకు ప్రజలకు నాణ్యమైన గృహోపకరణాలు అందించాలని ఆకాంక్షించారు. సూక్ష్మ తరహా పరిశ్రమలు నెలకొల్పి ఈ ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మందికి జీవనోపాధిని కల్పిస్తున్న గ్రాండ్ ఫర్నిచర్ అధినేత గ్రాండ్ మౌలాలి ఆమె అభినందించి, ప్రోత్సహించారు. ఆమె వెంట వంగరి రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న గన్నవరం బంక్ సిబ్బంది

మొదటి పేజీ తరువాయి

బైక్కు పెట్రోల్ కొట్టేందుకు కనీసం మెట్లు కూడా దిగకుండా మీరు ఎక్కడకు వస్తే.. అక్కడకు నేను వచ్చి పెట్రోలు కొట్టలా అని కరాకండిగా చెప్పు వినియోగదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు అదేవిధంగా మీరు దూరంలో ఉంటే నేను అక్కడికి రావాలా ఫోన్ పే, గూగుల్ పే కొడితే రెండు మూడు సార్లు నేను రాలేనంటూ వినియోగదారులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని చేస్తున్నారు. దీంతో ఆ బంక్ వద్దకు రావాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు ఇప్పటికైనా బంక్ యాజమాన్యం స్పందించి సిబ్బంది పనితీరు సరిగా చూసుకోవాలని, లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాల నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):** లైసెన్స్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను వెంటనే గుర్తించడం, లైసెన్సు లేకుండా వాహనాలను రోడ్లపై తిరగకుండా చేసేందుకు ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు గురువారం నుంచి ప్రత్యేక డ్రైవ్కు శ్రీకారం చుట్టారు. నగర పరిధిలో లైసెన్సు, నంబర్ ప్లేట్, నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపర్డ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్న 50 వాహనాల గుర్తించి సీజ్ చేసి, జరిమానా విధించారు. వాహన యజమానితోనే నంబర్ సరి చేయించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు మాట్లాడుతూ నగర పరిధిలో ప్రధాన కూడళ్లతో పాటు ప్రధాన రహదారులపై నిరంతరం స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండో ప్రాధాన్యత కింద నాలుగు చక్రాల వాహనాలను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హెల్మెంట్ లేకుండా వాహనాలు నడపడం, పరిమితికి మించి వాహనంపై వెళ్లడంతో జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వాహనదారులు జరిమానాల నుంచి తప్పించుకునేందుకు రిజిస్ట్రేషన్ అయి ఉన్నప్పటికీ కొంతమంది వాహనదారులు నంబర్ ప్లేట్ను తొలగించడం, మాట్లాడుతూ ఉన్న నంబర్ ప్లేట్ను తిప్పివంచడం, నంబర్ తుడిపివేయడం చేస్తున్నారని, దీనిని అసరాగా తీసుకుని కొంత మంది దొంగతనాలకు పాల్పడినప్పుడు నంబర్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అన్నారు. దీంతో చోరీలకు పాల్పడిన వారిని గుర్తించడం సవాల్గా మారుతోందన్నారు. దీనికి తోడు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను గుర్తించడం కూడా కష్టంగా మారుతోందన్నారు. నేరాలను నియంత్రించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని గుర్తించేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.మోటార్ వెహికల్ నిబంధనల ప్రకారం వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు నంబర్ ప్లేట్ ఉండాలని, తనిఖీల సమయంలో వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్నప్పుడు పట్టుబడితే ఐపిసి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా వింతశబ్దాలతో తోటి వాహనదారులను భయపెట్టేలా సైలెన్సర్లను అమరుస్తున్న ఆకతాయిలు వెంటనే వాటిని తొలగించాలని లేకుంటే చర్యలు వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న , సాగర్ ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాల సందర్శన చేసి, రాజకీయ నేతల, రాజకీయ పార్టీలకు సంబంధించి క్యాలెండర్లు, పోస్టర్లు ఫోటోలు తొలగించింది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం లోకసభ ఎన్నికల షెడ్యూల్ ను ఈ నెల 16న విడుదల చేసిందని, షెడ్యూల్ విడుదలైన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో 24 గంటల్లో, పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద 48 గంటల్లో, ప్రయివేటు స్థలాల్లో 72 గంటల్లో రాజకీయ నేతలు, రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్స్, ఫ్లెక్సీలు, ఫోటోలు తొలగించాలని, విగ్రహాలకు ముసుగు వేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు, నియమ నిబంధనలు అధికారులు, సిబ్బంది తప్పక పాటించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వున్నారు.

## వివాదాస్పద, తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

డిగ్రీ అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్స్ లో 2 నెలల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ పేరా సోషల్ మీడియాలో ట్రోల్ అయిన వార్తలో నిజం లేదని కలెక్టర్ అన్నారు. నిరాధార, తప్పుడు వార్తలు ట్రోల్ చేస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## వాహనాల తనిఖీ పకడ్బందీగా చేపట్టాలి :మధిర సీఐ మధు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** వాహన తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని మధిర సీఐ మధు అన్నారు. మండల కేంద్రంలోని ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో వైరా – జగ్గయ్యపేట ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం ఆయన తనిఖీ చేశారు. తొలుత చెక్‌పోస్టుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్, ఎన్నికల సిబ్బందికి సీఐ మధు పలు సూచనలు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం అక్రమ రవాణా జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. చెక్‌పోస్టు వద్ద రిజిస్టర్లను విధిగా మెయింటెన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కె మధు బాబు, జేఈ నవీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



**వైరాసూర్యమేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ప్రకటించి జీవో ఇవ్వడం పట్ల వైరా కమ్మ జన సేవా సమితి హర్షం ప్రకటించింది. వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో కమ్మ జన సేవా సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. కమ్మ కులస్తుల చిరకాల కోరిక కమ్మ కార్పొరేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ ఆమోదం తెలపడంతో వైరాలో కమ్మ జన సేవా సమితి సభ్యులతోపాటు కమ్మ సంఘం హర్షం వ్యక్తం చేసింది. కమ్మ జన సేవా సమితి అధ్యక్షులు చింత నిప్పు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు అభిప్రాయాలు వెల్లడిస్తూ కమ్మ కులస్తులు కూడా పేదవారు ఉన్నారని ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుకున్నారని అది ఈనాటికి నెరవేరిందని వారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారలోకి వచ్చి వంద రోజుల్లోనే కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమని వక్తలు అన్నారు కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయటంలో కీలక పాత్ర పోషించిన ఇతర నాయకులకి కి కమ్మ జన సేవా సమితి రుణపడి ఉంటామని అన్నారు. కమ్మ సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావుకు రాజ్యసభ సభ్యులు గారపాటి రేణుక చౌదరి. కి ఏర్పాటుకు సహకరించిన ఇతర నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ జన సేవా సమితి నాయకులు కట్టా కృష్ణార్జు రావు. సూర్యదేవర శ్రీధర్. డాక్టర్ కాపా మురళీకృష్ణ. లగడపాటి ప్రభాకర్ రావు.దామా వీరయ్య మందడపు మధుసూదనరావు. చింత నిప్పు రాంబాబు శ్రీరామనేని విజయభాస్కర్. చింతనిప్పు రాంబాబు సూర్యదేవర కృష్ణ ప్రసాద్ ఏం కృష్ణారావు మేదరమెట్ల శ్రీనివాసరావు రమేష్ పరుచూరి రాము తదితరులు హర్షం ప్రకటించారు.

## ప్రశాంతంగా పదిపరీక్షలు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** మండలంలోని సోమవారం నిర్వహించిన పదోతరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. నాలుగు కేంద్రాలకుగాను706 మంది విద్యార్థులకు గాను 700 మంది పరీక్ష కు హాజరు కాగా 6 గురు గైర్హాజరు. సేంట్ ఆలోషియస్ తనికెళ్ల లో 1,జడ్పిఎస్ ఎస్ తనికెళ్ల 4 గురు,కొణిజర్ల 1 చొప్పున హాజరు కాలేదు.ఎటువంటి సంఘటనలు,మాస్ కాపింగ్ జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు.99.15 శాతం హాజరై తెలుగుపరిక్ష రాశారు.

# మార్చి నెలలో 15 రోజులపాటు పోషణ పక్వాడ్ కార్యక్రమాలు

### తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తయారు చేసుకోండి

### ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ముదిగొండ సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అధ్యక్షతన సోమవారం జరిగిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో సీడీపీఓ కమలప్రియ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో 15 రోజులపాటు పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులో భాగంగా అంగన్వాడి టీచర్లు స్వయముగా తయారు చేసి తీసుకొచ్చిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి, తయారు చేసుకునే విధానాలను గర్భిణీలు,బాలింతలు, తల్లులకు అర్థమయ్యే విధంగా వివరించారు . మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్యలు దరి చేరమన్నారు. పుట్టబోయే బిడ్డ మంచి ఆరోగ్యం వంతుడుగా పుడతాడు అన్నారు.గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. కేంద్రంలో ప్రతి నెల పిల్లల బరువులు,ఎత్తులను పర్యవేక్షించి టీచర్లు తల్లులకు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు. ఆరోగ్య లక్ష్మి ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు కేంద్రాలకు వచ్చి తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారన్నారు. మూడు సంవత్సరములు నిండిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలు,పిల్లలకు అంగన్వాడి కేంద్రల ద్వారా అందించే వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, గ్రామ కార్యదర్శి సతీష్, యునైటెడ్ వే స్వచ్ఛ సేవా సంస్థ సభ్యులు ఎస్తేరు రాణి, అంగన్వాడీ టీచర్లు నాగరాణి, నాగేంద్ర, రుక్మిణి,ప్రేమలత, నాగమణి తల్లులు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు




**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా నియోజకవర్గ వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షల ప్రారంభం "సోమవారము"నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయిఉదయం 9:35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు9:35 గంటల తర్వాత వచ్చిన విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరుపరీక్షలు సహజావుగా నిర్వహించేటందుకు ఫ్లయింగ్స్కాడలను నియమించారుపరీక్ష జరిగే సమయంలో పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసివేశారు. పరీక్షా కేంద్రాలలోకి విద్యార్థులు, సిబ్బంది సహా ఎవరినీ ఎలక్ట్రానిక్ వస్తువులతో అనుమతించరు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి సౌకర్యం తో పాటుపరీక్షా కేంద్రాలలో హెల్త్ సిబ్బందిని నియమించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కొనిజర్ల మండలంలో 4 సెంటర్లలో 706 మంది విద్యార్థులుఏన్కూర్ మండలంలో 2 పరీక్షా కేంద్రాలలో 324 మంది విద్యార్థులువైరా మండల లో 4 పరీక్ష కేంద్రాలలో 711మంది విద్యార్థులుసత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలో 2 పరీక్షా కేంద్రాలలో 306 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.



## ఎన్నికల నిర్వహణ లో నిఘా బృందాల పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):** స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో నిఘా బృందాల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, ఎంసిసి బృందాలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో నిఘా బృందాలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. జిల్లాలో 15 ఎస్ఎస్టీ, 12 ఎఫ్ఎస్టీ, 27 ఎంసిసి బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన మొదటి 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆవరణల్లో, 48 గంటల్లో పబ్లిక్ స్థలాల్లో, 72 గంటల్లో ప్రయివేటు స్థలాల్లో రాజకీయ నాయకుల, రాజకీయ పార్టీలకు సంబంధించి హోర్డింగ్, ఫ్లెక్సీ, ఫోటోలు తొలగించాలన్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని అన్నారు. జప్తుల సంఖ్య కాకుండా, సమర్థవంతంగా ఉండాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సమాచార సేకరణ, ప్రజల్లో స్-విజిల్ యాప్ పై అవగాహన కలిగే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి ల పనితీరు క్రియాశీలకంగా ఉండాలని, రిజల్ట్ ఓరియంటెడ్ గా పనిచేయాలని అన్నారు. అన్ని రాజకీయ పక్షాలు, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాలన్నారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిలో అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్ బృందాలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వారి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, సిపిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూర్‌లో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం**



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** మండలంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాల్లో సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఏన్కూర్ హైస్కూల్లోని పరీక్ష కేంద్రంలో 215 మంది విద్యార్థులకు గాను 215 మంది, తిమ్మారావుపేట హైస్కూల్లోని పరీక్ష కేంద్రంలో 91 మంది కి గాను 91 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల ను దామోదర్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్క్వాడ్ బృందం తనిఖీ చేసింది. గదులన్నిటిని పరిశీలించారు.ఎండిఓ రమేష్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.ఈ రెండు పరీక్ష కేంద్రాలకు సి ఎస్ లగా శ్రీనివాసరావు,స్వప్న,డివోలుగా రాంచంద్రు,పుల్లయ్య వ్యవ హరించారు.పరీక్షా కేంద్రాల దగ్గర 144సెక్షన్ అమలులో ఉన్నది.



# నిరుపేద అభాగ్యులను ఆదుకోవడమే వైరా గ్రేట్ విజన్ క్లబ్ లక్ష్యం



**వైరాసూర్యమేజర్ న్యూస్:** నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడమే లక్ష్యంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ పనిచేస్తుందని రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు జిఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు అన్నారు. గత ఎనిమిది నెలల కాలంలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు అందించామని వృద్ధులకు అనాధలకు అభాగ్యులకు నిత్యవసరసరుకులు మరియు ఆర్థిక సహాయం అందించామని వారుతెలిపారు. గత ఎనిమిది నెలల కాలంగా వైరా గ్రేట్ విజన్ క్లబ్ నూట ఇరవై పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జోన్ రీజియన్ లోనే ముందుకు సాగుతోందని రాబోయే నాలు గు నెలల కాలంలో కూడా విస్తృత సేవలు అందించి జిల్లాలో నెంబర్ వన్ స్థానం ఉండాలని రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు అన్నారు సోమవారం లయన్స్ ఐ కేర్ హాస్పిటల్ నందు సేవా కార్యక్రమం

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అద్వర్యం లో నిత్యావసర సరకులు మరియు ఆర్థిక సహాయంను గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అద్వర్యంలో అన్నారుగూడెం కి చెందిన వృద్ధ దంపతులు తొర్లపాటి దాసు మంగమ్మ కు నిత్యావసర సరుకులు మరియు ఆర్థికసహాయం అందించారు ఈ కార్యక్రమము లో జియంటి.కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు ఆర్సీ.లగడపాటి ప్రభాకరరావు గంగవరపు కిషన్ డాక్టర్ రవిచంద్ర వుయ్యూరు రామకృష్ణ కే.గోపి హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా సింగరేణిలో మా రైళ్ళు బండ్లను మాకు నడపండి

**సింగరేణి నుండి అన్ని స్టేషన్లలో ఈ రైళ్ళ ను ఆపాలి.**

**రైళ్ళ బండ్ల సాధనే మా లక్ష్యంగా మా జంక్షన్ మా మేనిఫెస్టో..**

**అన్ని రైళ్ళను నడపండి -అన్ని రైలుబండ్లను స్టేషన్లో ఆపండి మహా ప్రభో!!**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి18) సింగరేణి బొగ్గు గనుల తవ్వకాలకు చరిత్రలో పేరు గాంచిన గ్రామం. అలాంటి సింగరేణి(కారేపల్లి)గ్రామాన్ని మరచిన ప్రభుత్వాలు.130 సంవత్సరాలు బొగ్గు గనులకు పేరుగాంచిన చరిత్ర సింగరేణి గ్రామానిదే..అలాంటి సింగరేణి పేరుగాంచిన గ్రామాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ నాయకులు రైలు బండ్లను ఆపలేని దుస్థితి.గతంలో అన్ని రైలు బండ్లు ఈ స్టేషన్ లో ఆగేది అలాంటిది ఈ సింగరేణి కారేపల్లి రైల్వే స్టేషన్లో రైలు బండ్లు ఆపకపోవడం జిల్లా ప్రజలు మండల ప్రజలు తమ బాధను ఎవరికి చెప్పాలో అర్థం కాని పరిస్థితి.డోర్నకల్ నుండి కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డుకు గతంలో నడిచిన రైళ్లను కరోనా సమయంలో రద్దు చేసిన రైల్వే శాఖ ఇంతవరకు ఆ రైళ్ళను పూర్తిస్థాయిలో పునరుద్ధరించలేదు.అంతేకాదు నడుస్తున్న ఒకటి రెండు రైళ్లను కూడా కారేపల్లి రైల్వేలైన్లో గతంలో ఆగిన అన్ని స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వలేదు.దీనితో గతంలో నడిచిన మా రైళ్ళను పునరుద్ధరించండి అంటూ కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్ లోని రైల్వే అధికారులు,పార్లమెంట్ సభ్యులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదు.కొత్తగా రైళ్లు ఇవ్వమని అడగడం లేదు గతంలో నడిచిన మా రైళ్లనే మాకు నడపండి మహాప్రభో అని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించలేదు.ఆచార్యకరమైన విషయం ఏమిటంటే కరోనా సమయంలో దేశవ్యాప్తంగా రైళ్ళన్నింటినీ రద్దు చేసిన రైల్వేశాఖ కరోనా మహమ్మారి ఉధృతి తగ్గిన తర్వాత దేశవ్యాప్తంగా అన్ని రైళ్ళను పునరుద్ధరించగా,గిరిజన ప్రాంతమైన డోర్నకల్ నుండి భద్రాచలం రోడ్డు వరకు నడ్చే రైళ్లలో మాత్రం ఒకటి,రెండు మినహా మిగతా రైళ్లను పునరుద్ధరించక పోవడం పట్ల ఈ ప్రాంతంపై రైల్వే శాఖకు ఉన్న వివక్ష ఏమిటో స్పష్టమౌవుతుంది.అంతే కాదు కారేపల్లి రైల్వే స్టేషన్లో కరోనాకు ముందు రిజర్వేషన్ కౌంటర్ ఉండగా కరోనా తర్వాత ఆ రిజర్వేషన్ కౌంటర్ ను కూడా ఎత్తివేశారు.ఈ రైల్వేలైన్లో నిత్యం గూడ్స్ రైళ్ల ద్వారా బొగ్గు డొలమైట్ రాయిని గూడ్స్ రైళ్ల ద్వారా సరఫరా చేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్న రైల్వే శాఖ ఈ రైల్వే లైన్లోని ప్రయాణికుల సౌకర్యాలపై మాత్రం చిన్న చూపు చూస్తోంది.కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్లో నెల కొని ఉన్న సమస్యల పరిష్కారానికి రైల్వే అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఆయా ప్రాంతాలకు ప్రయాణాలు చేయడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాబట్టి కారేపల్లి జంక్షన్ రైల్వే లైన్ లో రైళ్ల పునరుద్ధరణ,మరియు పైన పేర్కొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ 10 అంశాలతో సింగరేణి(కారేపల్లి) గ్రామానికి చెందిన ఇందుర్తి సురేందర్ రెడ్డి మా జంక్షన్ మా మేనిఫెస్టో పేరుతో ఒక కరపత్రం రూపొందించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంటు స్థానం నుండి గెలిచే అభ్యర్థి కారేపల్లి జంక్షన్ రైల్వేలైన్ లో రైళ్ల పునరుద్ధరణ,రైల్వే స్టేషన్లో సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేస్తూ ఈ మేనిఫెస్టో ను ఖమ్మం పార్లమెంటు స్థానానికి పోటీ చేసే ప్రతి అభ్యర్థికి ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక

**"మధిర మండల జానపదకళారూపాలు - జాతరలు"అనే అంశంపైజిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు పోటీలకు ఎంపిక తెలుగు అధ్యాపకురాలు డా || ఇందిర పర్యవేక్షణలో రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్) :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కమిషనర్ కళాశాల విద్య వారు నిర్వహించే రాష్ట్రస్థాయి జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టు పోటీలకు ఎంపికయ్యానట్లు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్. ఎన్.శాస్త్రి, కపరఘటంలో తెలిపారు. మధిర మండల జానపద కళారూపాలు – జాతరలు" అనే అంశం మీద ప్రాజెక్టును తెలుగు అధ్యాపకురాలు డా. %వా%.ఇందిర పర్యవేక్షణలో షేక్.షారుఖ్ ఖాన్, బి.సతీష్, టి .శ్యామ్, డి . శ్రీను, ఆర్.వీ.ఎం .రాజు రూపొందించగా వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏ.ఎల్. ఎన్.శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె.రవికుమార్ అభినందించారు.

## సింగరేణి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడి రాజీనామా



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లిమార్చి18)బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసారు.బిఆర్ఎస్ పార్టీలో దాదాపు గత నాలుగు సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని కార్యకర్తల కోసం నిరంతరం ప్రజలలో ఉంటూ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా ప్రజలు మనల్ని పొంది సుమారు రెండు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీకి పమ్మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమాశంకర్ పార్టీకి రాజీనామా చేయడం పార్టీకి తీవ్ర నష్టం మని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు.పార్టీలో రెండు వర్గాల కార్యకర్తలను నాయకులు ఉన్నప్పటికీ అందర్నీ సమన్వయ పరుస్తూ పార్టీ బలోపేతం కోసం పనిచేయడంతో పార్టీలోను వ్యక్తిగతంగా మండలంలో తనదైన స్థానాన్ని సంపాదించుకున్నాడు.ఏ పార్టీలోకి వెళ్లిన తన వెంట సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు వెళ్లే అవకాశం ఉందని పార్టీ శ్రేణులు చర్చ జరుగుతుంది.అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుండి తాను నిర్వహించిన పార్టీ కార్యక్రమాలు ఫుల్ సక్సెస్ అయ్యాయి.బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడుతున్న తత్వాన్ని చూసి అప్పటి మాజీ ఎమ్మెల్యే రాములునాయక్ సీనియర్ నాయకులను కాదని ఉమా శంకర్ పమ్మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించారు.కమ్యూనిస్టు భావాజాలం కలిగిన వ్యక్తి మాట ఇస్తే తప్పకుండా బాధ్యత నిర్వహించే వ్యక్తిగా ప్రజలలో పేరును పొందాడు.తాను ఏ పార్టీలోకి వెళ్లిన ప్రజలు కార్యకర్తలు తన వెంట వస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ క్రమంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.పార్టీలు తనకు సహకరించిన పార్టీ పెద్దలకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నట్లు ఉమా శంకర్ ప్రకటనలో తెలిపారు.

# కల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి మరో ఇద్దరు పరిస్థితి విషమం**

**మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు**





**కల్లూరు మార్చి 18(సూర్య న్యూస్):** మండల కేంద్రంలోని ఎన్ ఎస్ పి నందు మీసేవ సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం సత్తుపల్లి నుండి ఖమ్మం వైపు వెళుతున్న డీసీఎం (ఏపీ 39 టి యక్స్ 3345) వాహనం రోడ్డుపై సడన్ గా బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న ద్విచక్ర వాహనదారుడు టీఎస్ 04ఎఫ్ హెచ్ 41 81 అదుపుతప్పి డీసీఎం ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. క్షతగాత్రులు మండలంలోని చంద్రుపట్ల గ్రామానికి చెందిన కోటమర్తి కాళీ తండ్రి అప్పారావు, ఇనపనూరి రవితేజ తండ్రి సంజీవరావు, ఇనపనూరి చరణ్ తండ్రి సత్యం గా గుర్తించారు. జరిగిన ప్రమాదంలో కోటమర్తి కాళీ,వయస్సు23 అక్కడికక్కడే మృతి చెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఇనపనూరి రవితేజ, ఇనపనూరి చరణ్ ను ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం అందించినప్పటికీ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం హాస్పటల్ కు తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక యస్ ఐ యస్ కే షాకీర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్






కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తగూడెం సింగరేణి హై స్కూల్ , సెయింట్ మేరీస్ హై స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపరిడెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు, త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు.ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బందికి గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ






**- ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకొనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వారితో సమావేశమై పోలీస్ సిబ్బంది శారీరిక దారుఢ్యం కోసం, మానసికంగా బలంగా ఉండటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలు, మెలకువలను మెరుగుపరచుకోవడానికి కూడా ఈ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు,చెక్ పోస్ట్ ల వద్ద విధులు, వాహనాల ముమ్మర తనిఖీ , ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ శిక్షణకు ఎంపిక చేయబడిన వారిలో ఇండోర్, అవుట్ డోర్ తరగతులలో ప్రతిభ కనబరచిన వారికి రివార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై ప్రవీణ్



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్)- సోమవారం ప్రారంభమైన పదో తరగతి పరీక్ష రాసేందుకు చుంచుపల్లి లో బాబు క్యాంపులోని గవర్నమెంట్ హై స్కూల్ పరీక్షా కేంద్రానికి చంద్రుగొండ మండలం విద్యార్థి దూరపల్లి శివలింగ రాజు తాను చేరుకున్న పరీక్షా కేంద్రం సరైనది కాక ఆందోళన చెందాడు. ఈ విషయాన్నీ అక్కడే విధులు నిర్వహిస్తున్న చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ఆ విద్యార్థి హాల్ టికెట్ ను పరిశీలించి పాత కొత్తగూడెం (బుడిదగడ్డ) ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షకేంద్రంగా గుర్తించారు. పరీక్ష సమయానికి 5 నిమిషాలు మాత్రమే సమయం ఉండటంతో ఎస్సై స్వయంగా తన పోలీస్ వాహనంలోనే తీసుకువెళ్లి విద్యార్థి రాయవల్సిన పాత కొత్తగూడెంలోని (బుడిదగడ్డ) ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి చేర్చారు. చివరి నిమిషంలో పరీక్ష రాస్తానో లేదో తెలియని ఆ విద్యార్థి సమయానికి పరీక్ష కేంద్రానికి రావడంతో ఊపిరిపించుకున్నట్లు అయ్యింది. ఎస్సై ఆ విద్యార్థికి ధైర్యం, ఆల్ ద బెస్ట్ చెప్పి మరి పరీక్ష కేంద్రంలో కి పంపడం జరిగింది. సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న ఎస్సై ప్రవీణ్ కు తల్లిదండ్రులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్)- పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను సోమవారం సందర్శించారు. రుద్రంపూర్ సెయింట్ జోసెఫ్ స్కూల్, సింగరేణి హై స్కూల్ లో బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షలు ముగిసే వరకు కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను, ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ ను తప్ప ఇతరులను లోనికి అనుమతించరాదని తెలియజేసారు.



# సేంద్రీయ ఎరువుల కూరగాయాలతో ఆరోగ్యం

**- రైతు మర్రి శ్రీనివాసరెడ్డి**



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) - సేంద్రీయ ఎరువులతో పండించే కూరగాయల వాడకంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే అశ్వాపురం మండల పరిధిలో బిజీ కొత్తూరు గ్రామంలో రైతు మర్రి శ్రీనివాసరెడ్డిని సంప్రదించాల్సిందే. రసాయన ఎరువులు, వాడి కూరగాయలు పండించడం ద్వారా అనేక రకమైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని నిత్యం మనం తినే ఆహారం విషతుల్యమైనదని మనకునా ఎంతో...కొంత.. ఆరోగ్యాన్ని రక్షించే ఆర్గానిక్ పంటలను ఎంచుకుందామని, సేంద్రియ ఎరువుల ద్వారా కూరగాయలు పండించాలని రైతు శ్రీనివాసరెడ్డి కోరారు. మన ఆరోగ్యం పై ఇప్పటికైనా శ్రద్ధ పెట్టాలి అనుకుంటే సేంద్రియ పద్ధతిలో పండించే కూరగాయలు ఆకుకూరలని తినాలని అనుకుంటే మండలంలోని బిజీ కొత్తూరులోని రైతు మర్రి శ్రీనివాస్ రెడ్డిని కలవాల్సిందే....ఆ రైతు సేంద్రియ ఎరువులతో ఆకుకూరలు కూరగాయలు పండిస్తున్నారు... రెడ్డి ఆవు ఎరువు మూత్రం, కొమ్ముల లోపలి నుండి తీసిన పదార్థం అయినటువంటి బిడి 500 వంటి సేంద్రియ పదార్దాలు, ఆకార్ష్ సిఎల్ వంటి ఎరలు ఇవే కాకుండా అనేక నేషురల్ ప్రొడక్ట్స్ సూడోమోనాస్, సేంద్రియ కార్బణం, సీవీడ్ ఎక్స్ట్రాక్ట్స్ పల్విక్ ఆసిడ్స్ సివిఆర్ మెథడ్ (మట్టి ద్రావణం పురుగు నివారణకు) వంటివి స్ప్రే చేస్తూ పంటలు పండిస్తున్నారు. ఆ రైతు శ్రీనివాస్రెడ్డి...

# సైనిక్ స్కూల్లో సీటు దక్కించుకున్న సోడే తన్విక

**- హర్షం వ్యక్తం రవీంద్ర పబ్లిక్ స్కూల్ హెచ్ఎం రమేష్**



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) - జాతీయస్థాయి సైనిక్ స్కూల్ ఫలితాల్లో మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థిని సోడే తన్విక అత్యధిక ప్రతిభ కనబరిచి సైనిక్ స్కూల్లో సీటు దక్కించుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ దొడ్డ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి సైనిక స్కూల్లో సీటు సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ అతి సాధారణ మారుమూల గ్రామం నుండి జాతీయస్థాయి పోటీ పరీక్షల కు పంపించి సైనిక స్కూల్లో సీటు సాధించి విద్యార్థి ఉన్నతకు దోహదపడిన రవీంద్ర స్కూల్ ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ను ఎంతగానో ప్రసంచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ





కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు, కళాశాల నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంఘీభావంగా హాజరయ్యారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో మెస్ బిల్లుల్లో అవినీతి జరిగిందనీ, కళాశాల ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయనీ, కళాశాలలో విద్యార్థినీల పట్ల ప్రిన్సిపాల్ అసభ్యంగా మాట్లాడుతున్నారనీ, కళాశాలలో, అక్రమంగా రాష్ట్రంలో ఏ మెడికల్ కళాశాలలో లేని విధంగా బస్ ఫీజులు వసూలు చేస్తున్నారనీ, మెడికల్ కళాశాల విద్యార్థులను అంతర్ కళాశాలల గేమ్స్ కు అనుమతించడం లేదనీ, ఫ్రెషర్, ఫేర్ వెల్ వేడుకలకు అనుమతించడం లేదనీ, కళాశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులపై పెత్తనం చలాయిస్తున్నారనీ వారి సమస్యలు కలెక్టర్ తక్షణమే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబునగర్ గ్రామంలో ఘనంగా పోషణ పక్వాడ



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని గొల్లగూడెం పంచాయితీ చంద్రబాబునగర్ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్వాడ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు, అన్నప్రసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం కార్యదర్శి శ్రావల్య, అంగన్‌వాడీ టీచర్స్ జ్యోతి, అరుణ, లలిత, సైదమ్మ, మంగతాయాలు, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రధమ బహుమతి పొందిన లస్య

– అభినందించిన టిఎస్‌పిఇయు–1535 వజీర్



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – భగవద్గీత కంఠస్థ శ్లోకాలు పోటీల్లో ప్రధమ బహుమతి పొందిన మాదిగ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యఓఉలు కలకోల శ్రీనివాస్ కుమార్ లాస్యను రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ –1535 జాతీయ నాయకులు ఎంఎ వజీర్ అభినందించారు. పాల్వంచలో జరిగిన యూనియన్–1535 యొక్క 26వ వార్షికోత్సవ వేడుకల్లో స్థానిక డిఎవి స్కూల్‌లో 8వ తరగతి చదువుతూ భగవద్గీత పోటీల్లో ప్రధమ బహుమతి పొందిన లాస్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.ఎ.వజీర్ మాట్లాడుతూ ఇంకా ఎన్నో ఉన్నత చదువులు చదివి ఎన్నో శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో రాధకృష్ణ, రాము, శ్రీను, నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, సత్యనారాయణ, ధనయ్య, హుస్సేన్, అజిజ్, ఖాన్, ఎవిచారి, శంకర్‌మణి, కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్ ప్రెసిడెంట్‌గా నయీమ్ ఖురేషి

– శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కౌన్సిలర్లు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఉర్దూఘర్ ప్రెసిడెంట్‌గా నయీమ్ ఖురేషి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కొత్తగూడెం మునిసిపల్ కౌన్సిలర్లు వై.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, 1వ వార్డు కౌన్సిలర్ బోయిన విజయకుమార్, పిడుగు శ్రీనివాస్, 18 వ వార్డు కౌన్సిలర్ పి.సత్యనారాయణచారిలు నయీమ్‌ఖురేషిని కలిసి పూలమాలలతో శాలువలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## శివాలయంలో అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్). మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి ఉప దేవాలయం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా నాగ హారతి కార్యక్రమాలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని జానకిపురం గ్రామస్తులు కోమటి మాధవరావు గోపిక దంపతులు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో స్థానిక తహశీల్దారు డి జగదీశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.

## రైస్ మిల్ వ్యవస్థాపకుని మృతికి సిపిఐ సంతాపం



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణంలో రైస్ మిల్స్ వ్యవస్థాపకులు నరేగే రామకృష్ణ(మిల్లు కృష్ణ) ఆదివారం మృతి చెందారు. మృతి వార్తా తెలుసుకునే సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడ్సుమల్లి సాయిబాబు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, నాయకులు కోటి నాగేశ్వరరావు, సుధాకర్, యూ హరీష్, రవి, తదితరుల మార్కెట్ ఏరియాలోని వారి స్వగృహానికి చేరుకొని నరేగే రామకృష్ణ పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మండలంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ జాగ్రత్తగా చేయాలని మస్టర్లో కొట్టివేతలు, దిద్దటాలు చేస్తే సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రిసైడింగ్ అధికారి ఎన్.రవి (అడిషనల్ డిఆర్‌డిఓ) సూచించారు. సోమవారం పాల్వంచ మండలంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక (ఇన్ హౌస్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ మస్టర్ పైన ఎట్టి పరిస్థితుల్లో వైట్నర్లు వాడవద్దని, కొలతలు వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## తాత్కాలికంగా నిలిచిన ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తాత్కాలికంగా నిలిపివేయబడిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ తాత్కాలికంగా ఆపివేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే తిరిగి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కావున మండలంలోని ప్రజా పాలన దరఖాస్తు దారులు సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) బూర్గంపాడు మండలంలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మొత్తం 4 పరీక్షా కేంద్రాలు బూర్గంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బూర్గంపాడు జడ్పీహెచ్‌ఎస్ టిఎస్‌ఆర్‌ఎస్ జి బూర్గంపాడు ఉప్పుసాక ఆశ్రమ పాఠశా ఏర్పాటు చేయగా మొత్తం 612 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 609 మంది పరీక్షలు రాశారు. ముగ్గురు గైర్హాజరైనట్లు ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేయగా ఎస్సై సుమన్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.తొలుత విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి ఇన్విజిలేటర్లు తనిఖీ చేసి అనుమతించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో అవసరమైన తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు.

## సజావుగా తొలిరోజు తెలుగు పరీక్ష...

– ఒకరు గైర్హాజర్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – పదవ తరగతి పరీక్షలు సోమవారం మొదలయ్యాయి. తొలి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగానే జరిగింది. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు పరీక్ష కేంద్రాలలో 249 మంది విద్యార్థులకు గాను 248 మంది పరీక్షలకు రాగా ఒక విద్యార్థి గైర్హాజరైయ్యారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను పోలీసులు అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించారు. పరీక్షలకు సిద్ధమైన విద్యార్థులకు ఉపాధ్యాయులు సిబ్బంది ఆల్ ది బెస్ట్ చెప్పి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# సజావుగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

- ఏప్రిల్ 18 న నోటిఫికేషన్ విడుదల
- 5 నియోజకవర్గాల పరిధిలో 1095 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ నెల 16 మధ్యాహ్నం 3 గంటలకు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎన్నికల షెడ్యూల్ నిబంధనలను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పీ రోహిత్ రాజ్ వివరించారు. లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18 వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఏప్రిల్ 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరణ ఉంటుందని ఏప్రిల్ 26వ తేదీన స్క్రూట్నీ నిర్వహణ, నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 29 చివరి తేదీ అని తెలిపారు. మే 13 వ తేదీన ఎన్నికలు నిర్వహించి, జూన్ 4 న కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా పకడ్బందిగా అమలు చేసేందుకు 24 గంటలు పనిచేయు విధంగా 1950 నెంబర్తో కంట్రోల్ రూము ఏర్పాటు చేస్తామన్నారు. కంట్రోల్ రూము, సి- విజిల్ యాప్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించుటలో ప్రజలు సమస్యలను కంట్రోల్ రూముకనీ, సి విజిల్ యాప్కు కానీ తెలియచేయాలన్నారు. క్వాలిటీ రెస్పాన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టామని, ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను, గోడలపై రాతలను 48 గంటల లోగా తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల ప్రవర నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు 16 ఫ్లయింగ్. స్క్వాడ్స్, స్టాటిక్ సర్వే లెన్స్15 టీములు , వీడియో సర్వే లైన్స్ టీమ్లు 18, ఎంసిసి టీమ్స్ 30, టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల సంఘ నియామవళిననుసరించి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ప్రచార పోస్టర్లు, కరపత్రాలు ముద్రించే ప్రింటింగ్ సంస్థలు కచ్చితంగా వాటిపై ప్రింటర్ పేరు పబ్లిషర్ పేరు, మొబైల్ నెంబర్ ను విధిగా ప్రచురించాలన్నారు. అలా చేయని పక్షంలో బాధ్యులపై ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 16 వరకు ఓటు హక్కు నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఈ అవకాశం అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు, జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా ప్రజలు మీడియా ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల పరిధిలో 1095 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లాలో మొత్తం 9,84629 మంది ఓటర్లున్నారని వారిలో పురుషులు 4,78098, మహిళలు 506471, ట్రాన్స్‌జండర్లు 60, ఎన్ఆర్ఐలు 53, సర్వీసు ఓటర్లు 730, 85 సంవత్సరాలు పైబడిన వారు 6481, దివ్యాంగ ఓటర్లు 14021 మంది ఉన్నట్లు వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు ర్యాంపులు, వీల్ చైర్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్లను, ఫిర్యాదులు మరియు సందేహాలను నివృత్తి కొరకు 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా ఐడిఓసి కార్యాలయంలో 08744-233100, 1800-425-0950 టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయుటకు గాను ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 50,000 అంతకుమించి నగదు వెంట తీసుకు వెళ్ళినప్పుడు సరైన పత్రాలు విధిగా చూపించాలని లేనియెడల నగదు సీజ్ చేయబడుతుందని.ఆయన తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, పినపాక ఏ ఆర్ ఓ ప్రతీక్ జైన్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలకు పటిష్ట చర్యలు

## కేంద్రాలను పరిశీలించిన ఎస్ఐ




అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట చర్యలు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ శ్రీరాముల శ్రీను పేర్కొన్నారు. సోమవారం అశ్వారావుపేట మండలంలో ప్రారంభమైన 10వ తరగతి పరీక్షా కేంద్రాలైన సున్నంబట్టి పాఠశాల, అశ్వారావుపేట బాలికల హై స్కూల్, అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎస్ఐ సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు. ఈ క్రమంలో పరీక్షలు కొనసాగుతున్న తీరు పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా ఎస్ఐ మాట్లాడుతూ పరీక్ష నియమాల ప్రకారం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసే విధంగా తగు ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ షాప్స్ మూసివేశామని, పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీలు ఏర్పాటు మరియు పరీక్ష జరుగుతున్న సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఇద్దరు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు పరీక్ష కేంద్రం చుట్టుపక్కల గుమ్మిగూడ కూడదని అనుమానాస్పదంగా కనిపించిన పరీక్షా నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. అనఅధికార వ్యక్తులకు పరీక్ష కేంద్రంలోనికి ప్రవేశం లేదని వీటిని పర్యవేక్షించడానికి ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ సిబ్బందిని నియమించామని, పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నమని ఎస్ఐ తెలిపారు.ఎస్ఐ వెంట కానిస్టేబుల్ ధర్మరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీ సమయానికి గంట ముందు పర్మిషన్ ఇవ్వాలి

## - జీఎంను కోరిన మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - రంజాన్ మాసం సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న వారికి డ్యూటీ సమయానికి గంట ముందు పర్మిషన్ ఇవ్వాలని మైనార్టీ ఎంప్లాయి స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేట్ జిఎం పర్సనల్ కోరారు. ఈ మేరకు సోమవారం సింగరేణి సంస్థ కొత్తగూడెం కార్పొరేట్ హెడ్ ఆఫీస్ నందు కార్పొరేట్ జి.యం అసోసియేషన్ అధ్యక్షులు ఎండి రజాక్ ఆధ్వర్యంలో సభ్యులు జి.ఎం పర్సనల్ హనుమంతరావు మెమోరాండం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా డ్యూటీ సమయానికి ఒక గంట ముందు డ్యూటీ విరమణ కోసం తెలంగాణ ప్రభుత్వం ది.06/03/2024 న సర్కులర్ ఇచ్చారని, సింగరేణి సంస్థలో కూడా ఇంప్లిమెంట్ చేసి సింగరేణిలో పనిచేసే ఉద్యోగులకు గంట ముందు పర్మిషన్ ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి.రజాక్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ హుస్సేన్, ఎస్కే.గౌస్, ఎండి.సత్తార్‌పాష, నఖ్వి, సవీర్, అధర్ యాకుబుద్దీన్, ఖాజాపాషా, హనీఫ్, జానీపాషా, రియాజ్, అజ్జుపాషా, రహిమాన్, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీరామనవమిలో భక్తులకు లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు. భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు మహెూత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు చెప్పారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోనుకు ఒక ఎంపీవోతో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆమె చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఏఈలను నియమించాలని మిషన్ భగీరథ ఈఈని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. రెస్క్యూ టీములను అందుబాటులో ఉంచుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పట్టిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. పార్కింగ్ ప్రాంతాల్లోనే భక్తులు వాహనాలు నిలుపుదల చేయు విధానం చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళకుండా ప్రమాద హెచ్చరికలు బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని, ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు ధృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్‌ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆమె భక్తులకు సూచించారు. హోటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. హోటల్లో రూములు ఖాళీలు, ఆక్రమణపై ఎప్పటికప్పుడు పరిశీలన చేసి నివేదికలు అందజేయాలని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన డిపిఆర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, దేవస్థానం ఈవో రమాదేవి, డిఆర్ఓ రవిద్రనాథ్ ఆర్డిఓ మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పనకై





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు తమకు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం సుమారు 300 ల మంది విద్యార్థులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పలుమార్లు కాలేజ్ ప్రిన్సిపాల్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో విసుకు చెందిన మెడికల్ కాలేజ్ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయానికి వద్ద ధర్నా నిర్వహించారు. హాస్టల్లో సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆడపిల్లల హాస్టల్ కి వెళ్లి వారి డ్రస్ కోడ్ విషయంలో ప్రిన్సిపల్ అసభ్యంగా మాట్లాడుతున్నారని, కనీసం తాగేందుకు కూడా మంచినీటి సౌకర్యం సరిగా లేదని విద్యార్థులు ఆరోపించారు. సెక్కురిటీ, అటెండర్లు సైతం సార్, మేడం అని పిలవాలంటూ విద్యార్థుల పై పెత్తనం చేస్తున్నారని, ఎందుకు పిలవాలని ప్రశ్నిస్తే ప్రిన్సిపల్ ఆదేశాలు ఇచ్చారని చెబుతున్నారని, సెక్యూరీటి సిబ్బంది బెదిరింపులు కూడా ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో మెస్ బిల్లుల్లో అవినీతి జరిగిందనీ, కళాశాల ఫండ్స్ దుర్వినియోగం అవుతున్నాయనీ, ఫ్రెషర్, ఫేర్ వెల్ వేడుకలకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల వద్దకు చేరుకున్న ప్రిన్సిపాల్ కాలేజ్ పరువు తీయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలకు ఉంటే చర్చించుకుందామని ఆందోళన చేస్తున్న విద్యార్థులని చల్లపరిచేందుకు ప్రిన్సిపాల్ ప్రయత్నం చేసినప్పటికి ఏడాదిగా తమ సమస్యలు విన్నవిస్తున్న పట్టించుకోవడంలేదని కళాశాల నుండి కిలోమీటర్ దూరంలో ఉన్న కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా అక్కడికి చేరుకున్న పోలీసులు ఆరుగురు విద్యార్థులను కలెక్టర్ వద్దకు పంపి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులను శాంతింప చేశారు.

## సింగరేణి కార్మికుల సొంతింటి సమస్య పరిష్కరించాలి - సిఐటియు






కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కార్మికుల సొంతింటి కల నేరవేర్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ – సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. సోమవారం జేవిఆర్ ఓసి సిహెచ్‌పిలో విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్‌లో నరసింహారావు మాట్లాడుతూ స్వంత ఇల్లు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సంస్థ రాష్ట్ర అభివృద్ధిలో ముందుభాగన నిలబడుతున్న కార్మికులందరికీ సొంతిల్లు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం అమలు చేయడం వల్ల కంపెనీకి ఎలాంటి ఆర్థిక భారం పడదని వివరించారు. ఇందుకోసం యాజమాన్యానికి పూర్తి వివరాలు సమర్పించామని పేర్కొన్నారు. సొంతింటి సమస్య పరిష్కారం అవుతే ఇన్‌కం టాక్స్ పరిష్కారం అవుతుందని తెలిపారు. "ఒకే కుటుంబం– ఒకే గమ్యం – ఒకే లక్ష్యం" అన్న యాజమాన్యం సింగరేణిలో అధికారులకు ఇన్ కం ట్యాక్స్ రియంబర్స్ మెంట్ తిరిగి చెల్లిస్తున్నారని కార్మికులకు చెల్లించటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వై.వెంకటేశ్వరరావు, బి.ప్రకాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహని సన్నిధిలో విద్యార్థుల కొరకు మేధాసూక్త పారాయణం

**– ముడుపులు కట్టి ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎందరో .....**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి దివ్యక్షేత్రంలో కొలువై ఉన్న కల్పవృక్ష నారసింహుని సన్నిధి ప్రతి నిత్యం భక్తుల రాకతో భక్తజన సంద్రంగా మారుతున్నది. సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవడంతో ఉదయం నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్వామి వారికి ముడుపులు కట్టి పూజలు చేయడం జరిగినది. ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు ఆ స్వామి వారు తీరుస్తారని విశ్వాసంతో విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగాలలో కూడా విజయ కేతనం ఎగరవేస్తామని బలమైన నమ్మకంతో విద్యార్థులు భక్తులు దేశ నలుమూలల నుండి అనేక మంది భక్తులు వచ్చి స్వామి వారికి ముడుపులు కడుతూ పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ కల్పవృక్ష నారసింహ సాలగ్రామ మూర్తి ఎన్నో లీలలు చూపుతున్నాడని ఇక్కడ ముడుపులు కట్టిన ఎంతో మందికి గత కొన్ని సంవత్సరాలనుండి విశేష ఫలితాలు వస్తున్నాయని అన్నారు అలానే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడం తో ఉదయం నుండే సాలగ్రామ సన్నిధి సందడిగా మారిందని అన్నారు అంతేకాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక పాఠశాలల నుండి గత కొన్నిరోజులుగా అనేక మంది విద్యార్థులు వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతున్నదని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు ప్రతి సంవత్సరం 41 రోజులపాటు మేధాసూక్త పారాయణం, సరస్వతి హెూమం, హయగ్రీవ అర్చన నిర్వహిస్తుంటామన్నారు.



## పేకాట స్థావరంపై ట్రాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

**– పోలీసుల అదుపులో ఎస్బీ కానిస్టేబుల్‌తో పాటు మరో నలుగురు వ్యక్తులు**

**– రూ.22 వేలు నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసిన సంఘటన పారిశ్రామిక వాడ సారపాకలో ఈ నెల 17 రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారపాకలోని కండక్టర్స్ కాలనీలో ఓ ఇంట్లో రాత్రి పేకాట ఆడుతున్న శిబిరంపై నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు రాజ్‌కుమార్, ప్రవీణ్ బృందం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న దల్లి మేఘనాథెడ్డి, బానోతు మోహనరావు (ఎస్బీ కానిస్టేబుల్), రుద్రపాలు సుభాష్, కూనారపు పాపారావు, బాలకృష్ణ(అలియాస్ బాలా) లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.22,240 నగదు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని బూర్గంపాడు పోలీసుస్టేషన్‌కు అప్పగించారు. ఈ మేరకు ఎస్సై సుమన్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చర్చలు సఫలం. పెరిగిన హమాలీల రేట్లు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) ఇల్లందు మండలం కొమరారం, రొంపేడు ఏరియా పరిధిలోని హమాలీల రేట్ల పెంపుదలపై సోమవారం పోలారంలో తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు) ప్రతినిధులకు, వ్యాపారస్తులకు మధ్య చర్చలు సఫలం కావడంతో ఒప్పందం కుదిరి హమాలీల రేట్లు పెరిగాయని హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కొక్కు సారంగపాణి తెలిపారు. గత రేట్లపై 15 నుంచి 20శాతం పెరిగాయని, ఈఒప్పందం 2025 నవంబర్ 15 వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ చర్చల్లో పట్టణ వ్యాపారస్తులు మోడెం వెంకన్న, నాళ్ల మనోహర్, పుల్లఖండం ఉపేందర్, పి.ఉమామహేశ్వరరావు, పి.రమేష్, దారావత్ శ్రీను, దారావత్ చందర్, యూనియన్ ప్రతినిధులు హమాలి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, నాయకులు బొర్ర బిక్షం, బి.తారాచంద్, కృష్ణ, శంకర్, రామారావు, సురేష్, జోగచంటి, పందిర్లపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జనకప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ కార్పోరేషన్లకు చైర్మన్ పదవులను కేటాయించింది. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియుసి చీఫ్ జనకప్రసాద్‌ను రాష్ట్ర మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డు కార్పోరేషన్ కమిటీ చైర్మన్‌గా నియమించింది. కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన జనకప్రసాద్‌కు ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కార్మికనేతగా అనేక సంవత్సరముల పాటు పనిచేస్తూ కార్మికులకు సంబంధించి కష్టనష్టాలు తెలిసిన వ్యక్తిగా ఉన్న ఆయనకు చైర్మన్ పదవీ దక్కడం హర్షనీయమన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తూ కార్మికుల మన్ననాలను పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాగే మరెన్నో పదవులు జనకప్రసాద్ అలంకరించాలని ఆకాంక్షించారు.



# ఖమ్మంలో ఐటిడిఏను వెంటనే ఏర్పాటు చేయాలి :

## -20న హైదరాబాదులో జరుగు గిరిజన గర్జన సభను విజయ వంతం చేయండి :

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

జిల్లా గిరిజనుల అభివృద్ధి కొరకు సంక్షేమం అభివృద్ధి, ఉపాధి ,విద్యా, వైద్యం, గిరిజనులకు అన్ని వేళలా అందుబాటులో రావటం కోసం, వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలని, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రంనాయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం గిరిజన సంఘం పాలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మూడు గన్యా నాయక్ అధ్యక్షతన కూసుమంచిలో జరిగింది . ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ , ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ను ఏర్పాటు చేస్తామని , గత ఎన్నికలలో హామీ ఇచ్చారని, అట్టి హామీ అమలుకు వెంటనే ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ 74వ ,వర్ధంతి సందర్భంగా ,హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని , గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతుందని ,వచ్చే



పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని చిత్తు చిత్తు గా ఓడిస్తేనే గిరిజన హక్కులకు మనుగడ ఉంటుందని, ఆయన తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన తెలంగాణ రాష్ట్ర సర్కారును డిమాండ్ చేశారు .గిరిజన బ్యాక్ లాక్ పోస్టులను వెంట వెంటనే భర్తీ చేయాలని, వారు కోరారు. కూసుమంచి మండల కేంద్రంలో గిరిజన సెల్ఫ్ మేనేజ్మెంట్ హాస్టల్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం పూనుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా నాయకులు బానోతు బాలాజీ నాయక్, భూక్యా కృష్ణ నాయక్ , హలావత్ బాసు నాయక్, భూక్యా నాగేశ్వరావునాయక్, భాను శ్రీనునాయక్ ,బోడా మోహన్నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్కే మిల్క్ ప్రొడక్షన్స్ వారి

## - ఆహా ఏమి రుచి :

## - టీ పాయింట్ ను ప్రారంభించిన మాదాసు :



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ పాయింట్ ను కూసుమంచి ఎం పీ టీ సీ సభ్యులు మాదాసు ఉపేందర్రావు, భారీ వీరభద్రం లు వారు ఇరువురు కలిసి ఘనంగా టీ పాయింట్ ను వారు ప్రారంభించారు.కూసుమంచి లోని నేలకొండపల్లి రహదారిలో నూతనంగా ఎస్ ఆర్ కె మిల్క్ ప్రొడక్షన్ సంస్థ వారిచే ఏర్పాటు చేసిన టీ పాయింట్ ,పాలు, పెరుగు, బాదం ,మిల్క్ లభించే విధంగా ఏర్పాటు చేసిన షాపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరశు రాం,షాపు నిర్వాహకులు తిమ్మిడి నాగరాజు,కొండా మైపాల్, ఎస్కే సొందు, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, ముసుకు మాధవరెడ్డి ,స్థానిక యువకులు ,వారి బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న తల్లి లాంటిది కాంగ్రెస్ పార్టీ నే

## -కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డి :

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారుగా మూడు నెలలు అయిన సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు గ్యారెంటీలు ఇప్పటికే అమలు అమలు చేసి ప్రజలకు ఎంతో దగ్గర అయినది కాంగ్రెస్ ప్రభుత్వం , అదే విధంగా నిన్న ప్రకటించిన చైర్మన్ పదవుల్లో రాయల నాగేశ్వరావు కి స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉన్నదని ,కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఎల్లప్పుడూ సముచిత స్థానం తప్పకుండా ఉంటుందని, నాగిరెడ్డి రమేష్ రెడ్డి సోమవారం మీడియా ప్రతినిధులతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని,



అన్నదానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ, అని మనకు జన్మనిచ్చిన తల్లి ఎలాగైతే మనని ఆప్యాయంగా చుసు కుంటుందో అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా కన్నతల్లి లాంటిదని నాగిరెడ్డి రమేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో పదవులతో పని లేదంటూ, పార్టీ బలోపేతానికి యెనలేని కృషి చేసి రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బారీ మెజారిటీతో విజయం సాధించి యువ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే ప్రతీ ఒక్కరి ఆకాంక్ష గా కృషి చేసి తప్పకుండా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ దంకా మ్రోగటం తథ్యం అని రమేష్ రెడ్డి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రేణుకా చౌదరి ని కలిసిన మువ్వా





**బ్యూరో న్యూస్**

**ఖమ్మం,మార్చి18(సూర్య న్యూస్)**

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపులో ముఖ్య భూమిక పోషించిన కాంగ్రెస్ నాయకులు, తెలంగాణా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితుడు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు కు టి ఎస్ ఈ డబ్ల్యు ఐడీసీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిం చినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ,మంత్రులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు. తనను గౌరవించి అత్యంత బాధ్య తలు అప్పగించినందుకు సోమవారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరిని వారి కార్యాలయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మర్యాదాపూర్వక కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేస్తానని తెలియజేశారు.

# నిరుపయోగంగా వాటర్ ట్యాంక్

## - పట్టించుకోని అధికారులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలోని కొత్త లంకపల్లి గ్రామంలో హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా పైపు లైను పాడైపోయాయి. సంవత్స రాలు గడుస్తున్న ఇంత వరకు ట్యాంక్ పైపు లైను పనులు చేపట్లేదని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక మార్లు ఆర్డబ్ల్యూఎస్, గ్రిడ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పనులు చేపడ తామని చెప్పి సంవత్సరాలు నడుస్తున్నా యని ప్రజలు నీటి కోసం అవస్థలు పడుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆరోపించారు. మంచినీరు లేక ప్రజల అవస్థలు పడుతున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి నిర్మాణ పనులు చేపట్టి వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వర్ధిల్లాలి

## - అభివాదం చేస్తున్న నాయకులు

**ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**



ఖమ్మం జిల్లా ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గుమ్మెట తంబూర మోత బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా నూతన కమిటీ సమావేశము జరిగినది . ఈ సమావేశం వీరప్ప సమక్షంలో జరిగినది. ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సిరిగిరి మెన్నెం పాల్గొని నూతన కమిటీని నియమించారు . ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి చైర్మన్ పస్తం సహదేవరాజు గురిజీ (గంధసిరి), ఖమ్మం జిల్లా బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కళ్ళేం సీతయ్య (పల్లెగూడెం), పస్తం వెంకన్న, చేర్ల కోటయ్య, కె.వి కోటయ్య రాజు, కొండపల్లి గురవయ్య, శ్రీ పాటి నాగరాజు, పస్తం రామరాజు, పస్తం రంగారావు, గంజాయి కృష్ణ, గంధం జగన్నాథం (వి.ఎం.బంజార), సింగపూర్ శ్రీను (ముస్తాబ్ నగర్) , ఆలేటి లక్ష్మణ్ , భూతం రామచంద్ర , శ్రీ పాపతి శ్రీను, కళ్యాణం ఏడుకొండలు ను ఎన్నుకున్నారు.

# మువ్వా అభిమానుల సంబురాలు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టి.ఎస్.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి) చైర్మన్ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయబాబు నియమితులవ్వటం పట్ల మువ్వా అభిమానులు సంబురాలను అంబరాన్నంటేలా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో మువ్వా అనుచరుడు దొడ్డా రాజేంద్రప్రసాద్(అమ్ములు) దొడ్డా కిషోర్ ల ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం సంబురాలు నిర్వహించి కేక్ కట్ చేసి అభిమానులకు, చిన్నారులకు పంచిపెట్టారు. అనంతరం బాణసంచా కాల్చి ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎన్ టిఎస్ఓలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ స్టూడెంట్ సూఫీయాన్ బేగ్ మొఘల్‌కు సెకండ్ ప్రైజ్

**ఖమ్మం,మార్చి18(సూర్య న్యూస్)**



ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్డు లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో థర్డ్ క్లాస్ చదువుతున్న స్టూడెంట్ సూఫీయాన్ బేగ్ మొఘల్ సెకండ్ ప్రైజ్ సాధించినట్లు అస్కూల్ ప్రిన్సిపల్ ఎం. రవి తెలిపారు.సూఫీయాన్ బేగ్ మొఘల్ స్మార్ట్ వాచ్,గోల్డ్ మెడల్ తో పాటుగా మెరిట్ సర్టిఫికేట్ అందుకోవడం పట్ల స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి,స్టూడెంట్ ను అభినందించారు.గత ఫిబ్రవరిలో జరిగిన సెకండ్ లెవెల్ పరీక్షలో 5 వందల మంది స్టూడెంట్స్ పాల్గొనగా, అందులో 357 మంది స్టూడెంట్స్ మెరిట్ సర్టిఫికెట్స్ సాధించి రెండు, నాలుగు,ఐదు ర్యాంకులతో పాటుగా మరో 30 మంది కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు తెలిపారు.149 మందికి మెరిట్ సర్టిఫికెట్స్,19 మంది గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. స్టూడెంట్స్ పోటీ పరీక్షలు రాసినప్పుడే వారిలో ఉన్న ప్రతిభ బయట పడుతోంది ప్రిన్సిపల్ రవి స్పష్టం చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి సూఫీయాన్ బేగ్ మొఘల్ తో పాటుగా స్టూడెంట్స్ ను శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య అభినందించారు.ఈ అభినందన కార్యక్రమంలో ఎంజీఎం చేతన్, జోనల్ కోఆర్డినేటర్ కృష్ణారావు,ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, హైస్కూలు డీన్ హర్ష రాజు,స్వాతి,పార్వతి,గౌతమి పాల్గొన్నారు.

## తండ్రి మరణం... కుమారుడికి పరీక్ష

**కల్లూరు మార్చి18(సూర్య న్యూస్):**



కంటి రెప్పలా కాపాడినా తండ్రి దూరమయ్యాడనే బాధ ఓ వైపు.. పరీక్ష కాలం మరో వైపు. ఇలాంటి పరిస్థితి పగవాడికి కూడా రాకూడదనే వేదన. అలాంటి తరుణంలో తండ్రి చనిపోయిన బాధను పంటి బిగువున భరిస్తూ.. పొంగుకొస్తున్న దుఖాన్ని ఆపుకుంటూ ఓ విద్యార్థి పరీక్షకు హాజరైన ఈ విషాదకర ఘటన ఖమ్మం జిల్లా కల్లూరులో చోటుచేసుకుంది.పుట్టెడు దుఃఖంలో పదోతరగతి విద్యార్థి, కల్లూరు శ్రీరాంపురం కు చెందిన మారబోయిన అఖిల్ పదోతరగతి వార్షిక పరీక్షలు మొదటిరోజు రోజు . అయితే ఆదివారం రాత్రి తండ్రి కిడ్నీ సంబంధిత వ్యాధితో చనిపోయాడు. ఇంట్లో తండ్రి మృతదేహం ఉండగానే తప్పనిసరి పరిస్థితిలో మొదట రోజు పరీక్ష రాసిందు,తండ్రి చనిపోయిన బాధ ఓ వైపు.. పరీక్ష మరోవైపు ఎటూ తేల్చుకోలేక పోయిన సందర్భంలో బంధువులు ధైర్యం చెప్పి పరీక్షకు పంపించారు. ఆ బాధను పంటి బిగువున భరిస్తూ.. పొంగుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ అతడు పరీక్ష రాశాడు. పరీక్ష ముగిసిన వెంటనే వచ్చి తండ్రి అంత్యక్రియల్లో అఖిల్ పాల్గొన్నాడు.

## కేసుపల్లిలో యువకుడు మృతి

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**



ఏన్కూరు మండలం కేసు పల్లిలో కల్వర్టుకు బైక్ ఢీకొన్న సంఘటనలో అదే గ్రామానికి చెందిన శెట్టిపల్లి సురేశ్(40) అనే యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేసు పల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి సురేష్ ఆదివారం రాత్రి 8.30 సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి 11 గంటల వరకు తిరిగి రాలేదు. తన భార్య సరస్వతి కుటుంబ సభ్యులకు తెలపడంతో చుట్టు ప్రక్కన వెతికారు. గ్రామ సమీపంలోని కల్వర్టు వద్ద తలకు బలమైన గాయంతో సురేశ్ మృతదేహం లభ్యమయింది. ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ కల్వర్టుకు ఢీకొని మృతిచెందినట్లు మృతుని సోదరుడైన నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఏన్కూరు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు తమ్ముడి కుమారుడు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉండే సురేష్ ఆకస్మిక మృతి తో కేసుపల్లి గ్రామంలో విషాదం అలుముకుంది. సురేష్ మృతి వార్త తెలియడంతో పరిసర గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. వివిధ పార్టీల నాయకులు మృతదేహాని సందర్శించి నివాళులర్పించారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం పిడిఎస్ యు,పివైఎల్

### -భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లిమార్చి17) సింగరేణి మండలంలోని విద్యార్థి, నిరుద్యోగులను విస్మరించిన బిజెపి అభ్యర్థులను నిలదీద్దాం.నామాల ఆజాద్,ఎన్ వి రాకేష్.నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మతవిద్వేషాలు రెచ్చగొడుతూ చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలని పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఆజాద్ పివైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి రాకేష్ లు పిలుపునిచ్చారు.స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన బిజెపి ప్రభుత్వం నేడు మరొకసారి అవకాశం ఇవ్వమని మోడీ అడుగుతున్న నేపథ్యంలో వారు యువతకు,విద్యార్థికి ఇచ్చిన హామీలు అమలులో వివరిస్తూ ఓట్లు అభ్యర్థించాలన్నారు.తెలంగాణ, ఆంధ్ర విభజన హామీల అమలులో భాగంగా ఐఐఎం,ఐఐటీలను, కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు ఎందుకు చేయలేదు? సమాధానం చెప్పాలన్నారు. నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఎంతవరకు అమలు చేశారో యువతకు వివరించాలన్నారు. విదేశాల్లో దాగివున్న నల్లధనాన్ని దేశానికి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్లో డబ్బులు వేస్తామన్న హామీ ఎంతమందికి వేశారో చెప్పాలన్నారు.ఇవి ఏమీ చెప్పకుండా విద్యారంగాన్ని విధ్వంసం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక,అద్యాపకేతర పోస్టులను ఎందుకు భర్తీ చేయట్లేదని వారు ప్రశ్నించారు.విశ్వవిద్యాలయాలలో కులం మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ లబ్ధి పొంది నేడు దేశవ్యాప్తంగా వారు చేసిన అభివృద్ధి పేరుతో కాకుండా అయోధ్య పేరుతో మతం పేరుతో విద్వేష రాజకీయాలు చేసే నరేంద్ర మోడీ కుట్రలను ప్రజలు తిరస్కరించాలన్నారు.దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లా స్ఫూర్తితో మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం మార్చ్ 23న 93వ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా విద్యార్థి, యువతను చైతన్యవంతం చేసే దిశగా సభలు సమావేశాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వి వెంకటేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి,సహాయ కార్యదర్శులు భారత్, సురేష్, పి డి ఎస్ యు, పి వై ఎల్ జిల్లా నాయకులు వెంకటేష్, సతీష్, కరుణ్, పృధ్వి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఆర్సిఓ అంజలి

### -విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలి ...పేరెంట్స్ కమిటీ


**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**



కృష్ణాపురం మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలను ఆర్సిఓ అంజలి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గురుకులాల్లో సమస్యలు, సౌకర్యాలు ఎలాఉన్నాయో తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీల చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదులు, హాస్టల్ భవనం, మెస్ హాల్, బాత్రూంలు సందర్శించారు. అనంతరం అక్కడి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులు ఏటువంటి ఆందోళన చెడకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, మంచి మార్కులు తో ఉత్తీర్ణ సాధించాలని , తల్లితండ్రులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు చదువుతున్న పాటశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు.ఈ వసతి గృహంలో చదివే 10వ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన మొదటి ముగ్గురికి టీజీపీఏ తరుపున ప్రోత్సాహ భాహుమతి ప్రధానం చేస్తామని తెలియ జేశారు .ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బందితోపాటుగురుకుల పాఠశాల పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ పాల్గొన్నారు.

## జీరో బిల్లుల కోసం ప్రజలు ఇక్కట్లు

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్ :**



మండల పరిషత్ కార్యాలయంలో ప్రజలు జీరో బిల్లుల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీల్లో ఒకటైన గృహ జ్యోతి పథకం ను నూతనంగా ప్రవేశపెట్టిన పెట్టిన విషయం పాఠకులకు విదితమే.అయితే గృహ జ్యోతి పథకం ముఖ్య ఉద్దేశం రేషన్ కార్డు కలిగి ఉండి 200 యూనిట్ల విద్యుత్ ను వినియోగించే పరిధిలోని ప్రతి ఇంటికి లబ్ది చేకూర్చడమే. కానీ చాలా మంది వినియోగదారులకు జీరో బిల్లు రాలేదనే ఆందోళన తో ఎంపీడీఓ ఆఫీస్ చుట్టూ తిరుగుతు ధ్రువీకరణ పత్రాలు కూడిన దరఖాస్తులు అందజేస్తూ వచ్చారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించటం ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ ప్రక్రియను నిలిపివేశారు. ఈ విషయం తెలియని వినియోగదారులు సోమవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. అందరికి జీరో బిల్లులు వస్తుంటే మాకు మాత్రం ఎందుకు రాలేదని అధికారులను సంప్రదించగా ప్రజా పాలన దరఖాస్తును నింపే క్రమంలో ప్రజలు సర్వీస్ నెంబర్ సరిగ్గా పూరించకపోవడం ఒక కారణమని, అలాగే కొంతమంది దరఖాస్తును పూరించే క్రమంలో గృహజ్యోతి ఆప్షన్స్ ఎంచుకోక పోవడం కూడా ఒక కారణమని అదేవిధంగా ఈ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో కార్యాలయంలో ఆన్లైన్ ప్రక్రియను ఆపినట్లు అధికారులు తెలిపారు. అయోమయంలో వినియోగదారులు వెనుతిరిగి వెళ్లారు.

## బోనకల్‌లో సరిహద్దు చెక్ పోస్ట్‌ను తనిఖీ చేసిన ఏసీపీ





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని బోనకల్ సరిహద్దు ప్రాంతంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్ పోస్ట్ ను వైరా ఏసిపి రెహమాన్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది, సీఐఎస్ఎఫ్ పోలీసులకు పలు సూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. డబ్బు, మద్యం, బంగారం తదితర విలువైన వస్తువులు రవాణా జరగకుండా నిఘాను కట్టుదిట్టం చేయాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో ప్రజలందరూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్ ఎస్సై కె.మధుబాబు, ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పంచాయతీరాజ్ శాఖ జేఈఈ నవీన్ కుమార్, గిర్దావర్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు సందర్శన

**-కనీస అవసరాల పై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందించిన అధికారులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




పోలింగ్ కేంద్రాల కనీస సౌకర్యాల పై జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు ఎ సోమవారం సందర్శించారు. నేలకొండపల్లి మండలం లోని వివిధ శాఖలకు చెందిన ఆరుగురు అధికారులను సెక్టోరియల్ అధికారులు గా నియమించారు. మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, మిషన్ భగీరథ్ ఏఈ విజయరాజు, ఇరిగేషన్ డీఈఈ ఎన్.మన్మధరావు, మండల వ్యవసాయాధికారి అరుణకుమారి,మిషన్ భగీరథ డీఈఈ ఓం ప్రకాష్, ఖమ్మం అర్బన్ వ్యవసాయ శాఖ అధికారి శరత్బాబు లను మండలంలో సెక్టోరియల్ అధికారులు గా నియమించారు.వీరికి ఒక్కోక్కరికి 9 నుంచి 12 వరకు పోలింగ్ కేంద్రాలను కేటాయించారు.కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యల ను గుర్తించి జిల్లా కలెక్టర్ కు నివేదిక ను అందించనున్నారు.విద్యుత్ తాగునీటి సరఫరా టాయిలెట్స్ చెంచర వారి అధికారులు చర్యలకు కార్యచరణను రూపొందిస్తారు. సెక్టోరియల్ అధికారులతో పాటు మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి ఎంపీడీవో ఎం ఎర్రయ్య కూలింగ్ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## నిబంధనలు పాటించని...జిరాక్స్ సెంటర్స్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




పదో తరగతి పరీక్ష జరుగుతున్న సమయంలో సమీపంలో ఎక్కడా కూడ జిరాక్స్ సెంటర్ లు తీయకూడదనే నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు.మండల వ్యాప్తంగా జిరాక్స్ సెంటర్ యధేచ్ఛగా తీసే ఉంచుతున్నారు.మండలం లో చెరువుమాధారం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇది ఇలా ఉండగా...పరీక్ష కేంద్రాల వద్ద ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయుల హడావుడి చేస్తున్నారు.పరీక్ష కేంద్రాల వద్ద పాటించాల్సిన నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.పరీక్ష కేంద్రాల ను తొలి రోజు ఏ అధికారులు కూడ పర్యవేక్షిచలేదు. సింగారెడ్డిపాలెం గురుకుల పాఠ శాల లో 135 మందికి 134.నేలకొండపల్లి హైస్కూల్స్ లో 160 మంది కి మొత్తం హజరయ్యారు. చెరువుమాధారం కేంద్రం లో 121మందికి 120 మంది విద్యార్థులు,సింగారెడ్డి పాలెం గురుకుల పాఠశాలలో 134 మంది, నేలకొండపల్లి హైస్కూల్లో 160 మందికి మొత్తం హాజరయ్యారు. చెరువు మాదారం కేంద్రంలో 121 మందికి 120 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి.బి.రాములు ప్రకటించారు.




## యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్..**

సోమవారం నాడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి కోరుకున్నారు...



సోమవారం హైదరాబాద్ మాదాపూర్‌లోని HICC కన్వెన్షన్ హాల్ నందు ఖమ్మం ఎంపి నామా నాగేశ్వర రావు కుమారుడు భవ్య తేజ - శేష మనోజ్ఞ జ్యోతి ల వివాహ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

## చల్లబడిన వాతావరణం.. హైదరాబాద్‌లో వర్షం!



**హైదరాబాద్:-సూర్య మేజర్ న్యూస్..**

వేసవితాపంతో ఉక్కిరిబిక్కిరవుతున్న నగర ప్రజలకు వరుణుడు ఉపశమనం కల్పించాడు. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.మియాపూర్, చందానగర్‌సహా పలుచోట్ల వర్షం కురిసింది.